

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | గురువారం 16 నవంబర్ 2023 | www.navatelangana.com



- తుది జాబితా విడుదల చేసిన అధికారులు
- అత్యధికంగా తుంగతుర్తిలో 2,55,017 మంది
- అత్యల్పంగా భువనగిరిలో 2,16,941 మంది

ఉమ్మడి జిల్లాలో...
28,87,621 మంది ఓటర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఓటర్ల సంఖ్య తేలింది. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా అన్ని నియోజకవర్గాలను కలుపుకొని 28,77,517 మంది ఓటర్లు ఉన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ఆఫ్ ది డే ఈ నెల 10వ తేదీ ముందు వరకు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. దీంతో యువత పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకున్నారు. ఈ మొత్తం ఓటర్ల సంఖ్య పెరిగింది. వీళ్లందరూ నెలాఖరులో జరిగే ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. ఈ నెల 10 సాయంత్రం ఎన్నికల అధికారులు తుది జాబితాను విడుదల చేశారు. నల్గొండ జిల్లాలో 14,64,080 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లా లో 9,85,962 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,37,579 మంది ఓటర్లు ఉన్నారు.

నల్గొండ జిల్లాలో కొత్తగా

44 వేలు ఓట్లు నమోదు

ఓటు నమోదు ప్రత్యేక పూర్తి అయిన తర్వాత కొత్తగా ఓటు నమోదు అవకాశ ఇవ్వడంతో నల్గొండ జిల్లాలో 44029 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 37, 600 మందికి ఎన్నికల అధికారులు అప్రూవల్ ఇచ్చారు. మిగిలిన దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించారు. సర్వీస్ ఓటర్లు 543 మంది ఉన్నారు. ఇందులో 521 పురుషులు, 22 మంది

మిగతా 7లో...

మిర్యాలగూడలో...
ఎర్ర జెండా ఎగరడం ఖాయం



- ధన బలం ప్రజాబలం మధ్యనే పోటీ
- ప్రజల గొంతుకగా నన్ను అసెంబ్లీ కి పంపండి
- పలు గ్రామాల్లో జూలకంటి ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ ఎన్నికలలో మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని బాధలపురం, అవంతిపురం, యాదగిరి పల్లి, ఉట్లపల్లి, తక్కెరపాడు తడకమళ్ళ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు శాలవాలు

మిగతా 7లో...

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు సకాలంలో డబ్బులు వారి అకౌంట్లలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆలేరు, కొలనుపాక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, ట్యాబ్ ఎంట్రీలు వెంటనే నమోదు చేయాలన్నారు. రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు ధాన్యం తరలించి మిల్లులలో సకాలంలో అన్లోడ్ చేయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 293 కొనుగోలు కేంద్రాల ద్వారా 10,882 మంది రైతుల నుండి లక్షా పది వేల 872 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు రూ.78 కోట్లా 97 లక్షలు రైతుల ఖాతాల్లో జమచేసినట్టు తెలిపారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధాకారి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో...
రేసులో 408 మంది

- 118 మంది విత్ డ్రా
- ఎంపీ టికెట్ హామీతో రమేష్ రెడ్డి డ్రాప్
- బుజ్జగింపుతో కొండేటి మల్లయ్య ఉపసంహరణ
- అత్యధికంగా మునుగోడులో 39 మంది పోటీ
- అత్యల్పంగా 13 మందితో దేవరకొండ



నామినేషన్లు ఉపసంహరణ గడువు ముగిసింది. బుజగింపులు, భరోసాలు ఫలించాయి. దీంతో పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య తేలింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. తిరస్కరణ పూర్తి అయి బుధవారం ఉపసహరణ గడువు కూడా ముగిసింది.

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 118 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇందులో నల్గొండ జిల్లా నుంచి 79 మంది సూర్యాపేట జిల్లా నుంచి 32 మంది యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఏడుగురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో మిగిలిన వారు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 408 మంది పోటీలో ఉనట్టు అధికారులు తేల్చారు. ఇందులో అత్యధికంగా మునుగోడు నియోజకవర్గంలో 39 మంది పోటీలో ఉండగా అత్యల్పంగా దేవరకొండలో 13 మంది పోటీలో ఉన్నారు. 34 మందితో కోదాడ నియోజకవర్గం రెండో స్థానంలో ఉంది. మునుగోడు, కోదాడ ఈ రెండు నియోజకవర్గాల్లో మూడు ఈవీఎంలు ఉండబోతున్నాయి. నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, హుజూర్‌నగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో రెండు

మిగతా 7లో...

నవతెలంగాణ

నల్లగొండ

2

గురువారం నవంబర్ 16, 2023 www.navatelangana.com



ఉపాధిహామీ పనులను పరిశీలించిన డీఆర్‌డీఓ

నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా అభివృద్ధి అధికారి కాలిందిని బుధవారం మర్రిగూడ మండలాన్ని సందర్శించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజ్‌పేట తండాలోని నర్సరీ సందర్శించి నిర్వహణపై ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందికి నర్సరీల నిర్వహణ, కూలీల వేతన చెల్లింపులు, కూలీలకు మొబైల్ అటెండెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు,ఏపీఓ గుంటక వెంకటేశం,టిఏలు, ఈసిఓలు, రాజుపేట తండా పంచాయతీ సెక్రటరీ ప్రణీత, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుములలో జరిగిన మీటింగ్‌లో జానారెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మడం వల్లభాపురం రేగుల గడ్డ నారమ్మ గూడెం రాజన్న గూడెం పార్వతీపురం వడ్డెర గూడెం మర్లగడ్డ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం



రాష్ట్రంలో నాలుగు ఏళ్ళు నిరంతర విద్యుత్తు అందిస్తే జానారెడ్డి టిఆర్ఎస్ కండువా కప్పుకుంటానని చెప్పినట్లు తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జానారెడ్డి అసెంబ్లీలో ఆ మాటలు మాట్లాడినట్లు రికార్డులు ఉన్నట్లయితే కేసీఆర్ ప్రభుత్వం బయటపెట్టాలని అది నిజంగా మాట్లాడినట్టు టిఆర్ఎస్ ప్రభుత్వం నిరూపిస్తే తన నామినేషన్ను ఉపసంహరించుకుంటారని సవాలు పిసిరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రంగ సాయి రెడ్డి జడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి ఎడవల్లి వల్లబ్ రెడ్డి రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం ముంగి శివ మారయ్య కొండ శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ విజయ్ కుమార్ తదితులున్నారు.

ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సమగ్ర అభివృద్ధికి చట్టసభలో సామాన్యుడి గొంతును వినిపించేందుకు ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి పోరాటాల వారసత్వం కలిగిన ఉద్యమకారుడు అయిన కమ్యూనిస్టు బిడ్డ బొజ్జ చిన్న వెంకన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు కోరారు మంగళవారం మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఆనాడు నర్ర రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ బీఆర్ఎస్ ఇద్దరు చేసిన వాగ్దానాలు నీటి మూటలు గానే ఉన్నాయని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పట్ల పోరాడే మనలో ఒకడిగా ఉండేటట్టు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఎస్ కే నన్నేసాబ్ ఆ గ్రామ శాఖ కార్యదర్శి



పెద్దులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మర్రిగూడ



ఎన్నికల నిర్వహణ దృష్ట్యా మర్రిగూడ మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన లెంకలపల్లి, సరంపేట, రాంరెడ్డి పల్లి, మర్రిగూడ తిరుగండ్లపల్లి పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బాలసుబ్రమణ్యం సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా మండలంలోని చెక్ పోస్టులను కూడా పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, ఆర్ఐ బషీర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను పాల్గొన్నారు.

నేడు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

నేడు (16న) పట్టణంలోని గీతాభవనంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉద్యమకారులు నిరుద్యోగులు, రైతులు కార్మికులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీజేఎస్ నియోజక వర్గం కన్వీనర్ పులి పాపయ్య విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్, తెలంగాణ ఉద్యమ నేతలు యానాల లింగారెడ్డి, నాగులవంచ వెంకటేశ్వరరావు, బొమ్మ కంటి కొమరయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు, పల్లెబోయిన జానీ, నుక మల్లేష్, ఒంటెపాక సైదులు, ఒంటెపాక శ్రీనివాస్, మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-చండూర్

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించాయి. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రశ్నించే అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలన్నారు.



అవకాశవాద నాయకులను ఓడించి పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఉండే తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కేపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ట శివకుమార్, జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తి లింగం, చండూర్ సిపిఎం మండల సహాయ కార్యదర్శి జేరుపోతుల ధనంజయ, మర్రిగూడెం సిపిఎం మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య తదితరులు.

మండలానికి రంగన్న చేసిన కృషి మరువలేనిది

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండలంను ఏర్పాటు చేయుటకు పోరాటం చేసి సాధించిన జూలకంటి రంగన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ ప్రజలను కోరారు. బుధవారం అడవిదేవులపల్లి మండలంలోని వివిధ తండాలలో మిర్యాలగూడ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్నను గెలిపించాలని కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మన రంగన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ సాగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శు లు కొర్ర సైదా నాయక్, కోరే రమేష్, హనుమం తు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివనాయక్, బాలునాయక్, కోటినాయక్ పాల్గొన్నారు.

20న నకిరేకల్‌లో కేసీఆర్ సభ

- సభాస్థలాన్ని పరిశీలించిన చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



టిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఈనెల 20న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. అందుకోసం పట్టణంలోని మూసి రోడ్డులో బహిరంగ సభ స్థలంతో పాటు పార్కింగ్, ఇతర సౌకర్యాల కోసం విశాల ప్రదేశాన్ని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-పెద్దవూర



కేసీఆర్ పాలనకు చరమ గీతం పాడాలని, డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి ప్రజలను మభ్యపెట్టాలని సూస్తున్నారని మాజీ మంత్రి కుందురు జానా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో గుర్రంపూడు, పెద్దవూర మండలాల స్థాయి సీపీఐ కార్యకర్తలు సమీక్షా సమావేశం మాట్లాడారు. మద్యం, మనీతో మభ్యపెట్టాలని చూస్తున్న టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా, ఏ పార్టీ గెలిచినా రైతు బంధు, పెన్షన్లు బంద్ కావని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2 లక్షలకు పైగా ఖాళీగా ఉన్నా ఇప్పటి వరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న బిజెపి,బిఆర్ ఎస్ లను ఓడించి లౌకిక వాదం గల కాంగ్రెస్ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎల్ ఏ పల్లా వెంకట్ రెడ్డి, పల్లా నర్సిహమారెడ్డి, గడ్డం పల్లి బిక్షం రెడ్డి, రొయ్య రాములు, నెల్లికంటి సత్యం, మాజీ జెడ్ పి టి సీ వెంకటయ్య ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన తేజు

నవతెలంగాణ-హలియా



ఈ నెల 16,17 తేదీలలో సూర్యాపేట జిల్లా, నడి గూడెంలో జరగనున్న అండర్ 14 యస్‌జీయఫ్ ఫుట్ బాల్ పోటీలకు హలీయాకి చెందిన చింతల చెరువు తెజు ఎంపికయ్యాడు. తేజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ (చండూరు)నందు 9వ తరగతి చదువుతున్నాడు.ఎంపికైన క్రీడాకారుడి నీ పాఠశాల ప్రిన్సిపల్,కోచ్ లింగ్యా నాయక్ గార్లు అభినందించారు.

అభ్యర్థులు ప్రచార ఖర్చుల రిజిస్టర్ తేవాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ తేదీ నుండి ప్రచార కార్యక్రమం ముగిసే వరకు ఎన్నికల కొరకు చేసిన ఖర్చుల రిజిస్టర్‌తో ఆర్డీవో కార్యాలయంలో హాజరు కావాలని బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి శ్రీరాములు తెలిపారు. ఈనెల 19, 23, 28, తేదీలలో ఎన్నికల వ్యయపరిశీలకులు పరిశీలన చేస్తున్నందున, రోజువారీ ఖర్చుల రిజిస్టర్‌తో ఉదయం 11 గంటలకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం హాజరుకాని అభ్యర్థులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మెస్ నడిపేందుకు టెండర్లు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లాలో ఉన్న 217 మంది ట్రైనీ కానిస్టేబుల్‌ల కోసం 9 నెలల కాలవ్యవధికి మెస్ నడిపేందుకు టెండర్లు కోరుతున్నట్టు జిల్లా ఎస్పీ అపూర్వరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ ఫారాలను ఈనెల 19 నుండి 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రిన్సిపాల్ డిటిసి నల్లగొండ నందు పొందవచ్చు అని తెలిపారు. బిడ్ దాఖలు చేసేందుకు ఈనెల 27 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉందని పేర్కొన్నారు. డిసెంబర్ 5వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు టెండర్లను తెరవన్నట్లు తెలిపారు. డిసెంబర్ 8వ తేదీన ఉదయం 10:30 గంటలకు పోలీసు శిక్షణ కళాశాల నల్గొండ నందు సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని రాజపేట తండా గ్రామపంచాయతీలో బుధవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యొక్క ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దశరథ, దేవేందర్, కిరణ్ కుమార్, కొట్టం శ్రీను, రాజు నాయక్, వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | నవంబర్16, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలి

నవతెలంగాణ-పాలకవీడు

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, ప్రజా పోరాటం నిర్వహిస్తున్న ఎర్రజెండా ముద్దుబిడ్డ,హుజూర్‌నగర్ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలని ఆ పార్టీ మండలకార్యదర్శి కందగట్ల అనంతప్రకాశ్ కోరారు.బుధవారం మండలంలోని కోమటికుంట తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల, సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండా ప్రాతినిధ్యాన్ని చట్టసభల్లో ఉండేలా ప్రజలు చూడాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదన్నారు. ప్రశ్నించే గొంతుకలను అంచివేస్తూ తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా ఆదాని అంబానీలకు కట్టబెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి మళ్లీ ఎన్నికలు గెలిపిస్తే చేస్తామని అనడం ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి, పాలకీడు మండలంలో అభివృద్ధి, గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయ కులు తురికొండ వెంక టేశ్వర్లు, దాస్, నాయుడు పాల్గొన్నారు.



ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం

- అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని, సరైన పద్ధతిలో ఉపయోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక అన్నారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహి ంచిన ఓటరు చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. నిజాయితీగా ఓటు వేసేలా చైతన్యం నింపాలని యువతను కోరారు. ప్రతి ఓటు ప్రజా స్వామ్యంలో కీలకమేని తెలిపారు. ఎన్నికల అక్రమాలను అడ్డుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన సీ - విజిల్ మొబైల్ యాప్‌ను యువత ఉపయోగించాలని కోరారు. ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఓటరు కోసం అందుబాటులోకి తెచ్చిన వివిధ మొబైల్ యాప్ సేవలను వివరించారు. ఎన్నికల సంఘం ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ విద్యార్థులతో డౌన్‌లోడు చేయించారు.విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు, తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, అధ్యాపకులు శర్మకవిత, అరుణ, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు, పాల్గొన్నారు.



కిశోర్‌కుమార్ గెలుపు కోసం కృషి చేయాలి

ఇంటింటి ప్రచారంలో గార్డుల రజిత లింగరాజు

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీటీసీ గాడ్డుల రజిత లింగరాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు అవగాహన కల్పించారు.అభివృద్ధి,సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. నూతన పథకాలు అమలు కావాలన్నా రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపొందాలన్నారు.నియోజకవర్గంలో కిషోర్‌ని గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కనకట మహేష్‌గౌడ్,మహేశ్, ఇరుగుసందీప్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి ప్రదాత జగదీశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు. బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని రామ చంద్రా పురం, రత్నపురం, రామారం గ్రామాలలో జగదీశ్‌రెడ్డిని గెలిపి ంచాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. మూడోసారి జగదీశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామస్వామి, శ్రీనివాస్‌నాయుడు, మండఅధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాలి అనంతరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మద్దిరాల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆపార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గోల్కొండ మల్లేశ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రామ చంద్రాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మీసాల ఉపేందర్,వుబ్బగాని రవికుమార్, శివ కృష్ణ,గోల్కొండ రవి,వెంకటేష్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.



సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశమొచ్చింది

- నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం
- ప్రతి సంక్షేమపథకంలోనూ స్కాములే
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది. రండి కలిసి పనిచేద్దాం.. కాంగ్రెస్‌జెండాను ఎగురవేద్దాం అని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న ఆయన నవతెలంగాణతో మాట్లాడారు.

కాంగ్రెస్ క్యాడర్‌తో ఎలా సమన్వయం చేసుకుంటారు?

కాంగ్రెస్‌లో ఉన్న క్యాడర్ 15 ఏండ్లుగా అధికారానికి దూరమై, గెలవాలనే కసితో ఉంది. ఉద్యమ సమయంలో అందరితో మంచిసంబంధాలు ఉన్నాయి.

కాంగ్రెస్ టికెట్ ఆశించిన సీనియర్లు, మీకు సహకరిస్తారా?

పార్టీలో ఎక్కువ మంది టికెట్ కోసం పోటీ పడడం సహజం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్, గుడిపాటి నర్సయ్య, పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, అన్నెపర్తి జ్ఞానసుందర్, ఇటికాల చిరంజీవి, భాషపంగు భాస్కర్, కొండేటి మల్లయ్య మిగతా నాయకులందరి సహాయ సహకారాలు, సూచనలతో ముందుకు సాగుతా.

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ఏమంటారు?

తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. కేసీఆర్ పాలనలో నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలే. రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అ వ ం ల ం



కా లే ద ం. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో అవగాహన లేదు. డబ్బుతో మళ్ళీ ఎలాగైనా గెలవాలను కుంటున్నారు. అందుకే టెండర్లు లేకుండా వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యేగా గెలిస్తే బీఆర్ఎస్ లోకి పోతారనే ఊహాగానాలు వస్తున్నాయ్?

ఇది బీఆర్ఎస్ పార్టీ వాళ్లు చేస్తున్న దుష్ప్రచారమే. పార్టీ ఆవిర్భావం నుంచి తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమవ్యాప్తికి, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశా. అయినా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా స్థానికేతురుడికి టికెట్ ఇచ్చి నాకు ద్రోహం చేశారు. ఉద్యమస్ఫూర్తిని, నాలోని క్రమశిక్షణను గ్రహించిన కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి అత్యధిక మెజార్టీతో గెలిచి ఆమె రుణం తీర్చుకుంటా. ప్రాణం పోయేంతవరకు ఆదరించిన పార్టీకి అన్యాయం చేయను.

అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని అధికార పార్టీ అంటుంది ?

బీఆర్ఎస్ పాలనలో అధికార పార్టీ ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకుని వ్యక్తులు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గం కాదు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత కేసీఆర్‌ను గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది. విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. .కేసీఆర్ పాలనలో లీకేజీలు.. ప్యాకేజీలు తప్ప అభివృద్ధి శూన్యం. ఎంతో మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. ఒకవేళ కేసీఆర్ మళ్లీ గెలిస్తే రాష్ట్రంలో నిజాం పరిపాలన చూడాల్సి వస్తుంది. ఈ దోపిడీ దొరల పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది. నియోజకవర్గ ప్రజలు ఆలోచించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నా.



కలకోవ, గణపవరంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని కలకోవ. గణపవరం గ్రామాలలో బుధవారం బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి బొల్లం మల్లయ్యను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమే పథకాలే మల్లయ్యయాదవ్ గెలుపునకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గణపవరం నాయకులు లక్ష్మీ నర్సింహారావు,గౌని శ్రీను, మండల నాయకులు గన్నా నర్సింహారావు, గ్రామ నాయకులు మునగలేటి వీరబాబు, తొండల లింగయ్య, పనస వీరయ్య, అమరగాని వీరభద్రం, ముదిగొండ సైదులు, పనస శ్రీను, మామిడి మైసయ్య, తొండల ఉపేందర్, అనంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ పట్టణంలోని బీఆర్ఎస్ 24 వ వార్డు ఇన్‌చార్జి తండు సాయిరాంగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్య క్రమాలను ఓటర్లకు వివరించారు.





సమగ్రాభివృద్ధిలో కమ్యూనిస్టులదే కీలకపాత్ర

• సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాను ఫ్లోరిన్ రహిత ప్రాంతంగా గుర్తింపు రావడానికి ఎస్ఎల్‌బీసీ నీటి ద్వారానే సాధ్యమని గ్రహించిన కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నేడు నల్లగొండ జిల్లా కొంతమేర అభివృద్ధి జరిగిందని, సమగ్రాభి వృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని సీపీఐ(ఎం) నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని 1, 2, 3, 18, 19 వార్డులలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యల పట్ల పోరాడుతున్న కమ్యూనిస్టులు నేడు అసెంబ్లీలో లేకపోవడంతో అర్థవంతమైన చర్చ జరిగి ప్రజలకు ఉపయోగపడే చట్టాలను చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యము నియంతృత్వానికి దారి తీస్తుందని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పానగల్లులో చేపట్టలేదని ఆరోపించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ రైతు నాయకుడిగా నియోజకవర్గ అభివృద్ధిలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పట్ల అవగాహన కలిగిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి ఎండి. సలీమ్, ఊట్కూరి నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ, రుద్రాక్ష శేఖర్, రుద్రాక్ష యాదయ్య, దండెంపల్లి దశరథ, బుజ్జమ్మ, కొండ చంద్రకళ, జిట్టా సైదులు, దండెం పల్లి సరోజ,భూతం అరుణ, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, మారగోని నగేష్, చెనగోని వెంకన్న, శ్రావణ్, తరుణ్, కర్నాటి శ్రీరంగం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు పాల్గొన్నారు.

మహిళలందరికీ బస్సు ప్రయాణం ఉచితం



• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి

కుందూరు జయవీర్ రెడ్డి

పెద్దవూర: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఒకే సారి రెండు లక్షల ఋణ మాఫీ అమలు చేస్తామని నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం త్రిపురారం మండలం సత్యనారాయణపురం(క్యాంప్) గ్రామంలో ప్రచారంలో భాగంగా గ్రామ పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బరోసా పథకంలో భాగంగా వరి కొనుగోలులో ప్రతి క్వింటాకు అదనంగా 500 రూపాయలు ఇస్తామని తెలిపారు. 500 లకే గ్యాస్, మహిళలకు ప్రతి నెల ఫస్ట్ తారీఖున 2500 లు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



ఒక్కసారి అవకాశమివ్వండి

• సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

మోతె : ఒకసారి అవకాశం ఇస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు.బుధవారం మండలకేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాలరెడ్డి అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుండి అనేకమంది శాసనసభ్యులుగా ఎన్నికైనా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులకు మాత్రమే సరైన అవగాహన ఉందన్నారు.వారిని చట్టసభలకు పంపితే ప్రజల హక్కుల కోసం ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తారన్నారు.ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మేదరమెట్ల వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,దేవరం వెంకట్‌రెడ్డి, మిట్టగడుపుల ముత్యాలు, రవి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్, గుంటగాని ఏసు,కే.సత్యనారాయణ, నాగం మల్లయ్య,చర్లపల్లి మల్లయ్య, సోముగాని మల్లయ్య,కిన్నెర పోతయ్య, కొండ భాస్కర్,నాయకులు దోసపాటి శ్రీను,వై.పద్మ, బి.శంకర్‌నాయక్, వెంకటమ్మ,ఎల్లమ్మ ,బోడపట్ల హుస్సేన్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ... పూజారిలేని దేవాలయం రెండు ఒక్కటే...

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

ఎండి. జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ, పూజారి లేని దేవాలయం రెండు ఒక్కటేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారం బుధవారం చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సీపీఐ , సీపీఐ(ఎం) పార్టీలను నమ్మించి ఓట్లు వేయించుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మతోన్మాద బీజేపీ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓడించాలని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కందాల రంగారెడ్డి,జక్కిడి ప్రతాపరెడ్డి ,దేప జనార్దన్ రెడ్డి వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని అనేక ప్రజా ఉద్యమాలు సీపీఐ(ఎం) ద్వారా చేశానని తెలిపారు.శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మతోన్మాద బిజెపి పార్టీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎప్పుడు వారు కమిషన్ల కోసం కాంట్రాక్టుల కోసమో ప్రాకులాడే వ్యక్తులని తెలిపారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా తాను 30ఏండ్లుగా ఎర్రజెండా పక్షాన ప్రజల పక్షాన పోరాటాలు చేశానని తెలిపారు. ఈ ప్రాంతానికి నాయకత్వం వచ్చిన అమరుడు కందాల రంగారెడ్డి బాటలోనే నడవాలన్నారు. తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా, శ్రీనివాస్ చారి,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య,బత్తుల శంకర్ గౌడ్,ఎంపీటీసీలు తడక పారిజాతమోహన్, చెన్నబోయిన వెంకటేష్,సర్పంచ్ బూరుగు చంద్రకళ, సింగిల్ విండో మాజీ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి, అవ్వారి గోవర్ధన్,బోదాసు వెంకటేష్,పల్లె మధు కృష్ణ,కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..మరోమారు అభివృద్ధి చేసి చూపిస్తా

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి



ప్రజలు గులాబీజెండాకు అండగా ఎండగా ఉండి మరో మారు తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని కాసర్లపాడు, నాణ్యతండా, కొమ్మాల, లోయపల్లి, కోడూరు, తిమ్మాపురం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం కోసం గ్రామాలు, తండాలు, పట్టణాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు.తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా మార్చారన్నారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలకు ప్రజలు,అభివృద్ధి గుర్తుకొస్తాయని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్మితే కర్నాటక కష్టాలే ఇక్కడా పునరావృతం అవుతాయన్నారు.మోసపూరిత హామీలకు అడ్రస్ హస్తం పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. కొమ్మల గ్రామంలో గత పాలకుల మూలంగా గ్రామాలు కొట్లాటకే పరిమితమాయని నేడు ప్రజలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణాల్లో నివసిస్తున్నారని తెలిపారు.అందుకు నిదర్శనంగా పీఏసీఎస్ చైర్మెన్ కుంట సురేందర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్ తనయుడు చేతుల మీదుగా పావురాన్ని వదిలారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోరిశెట్టి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి, వల్లపు గంగయ్య, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ సర్పంచులు దబ్బేటి జ్యోతిరాణి, గంగాధరి వెంకటమ్మ , గాదరి శాంతమ్మ, గుగులోతు మాణిక్యం, ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, బీక్యానాయక్, సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు గాదరి వెంకన్న, రమావత్‌నాగు, మోహనాచారి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతి రేకంగా జాగీర్దార్లు, జమీందార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితమైన పోరాటాలు నిర్వహించి వారి కబంధహస్తాల నుండి ప్రజలను విముక్తి చేసిన భీమ్‌రెడ్డి ,మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి వారసురాలిగా, సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మీని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాద గిరిరావు కోరారు.బుధవారం పట్టణంలోని యూపీఎస్ పాఠశాల ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి దేశంలో కులం, మతం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి తన పగ్గం గడుపుకోవాలని చూస్తున్నదని విమర్శించారు.రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, నీళ్లు,నియామ కాల పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చి అవినీతి కుటుంబ పాలన చేస్తున్నదని విమర్శించారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని విమర్శించారు.అందుకే మతోన్మాద బీజేపీని, అవినీతికర బీఆర్ఎస్‌ను, అవకాశ వాద కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నాయకులు పాశంవెంకట్ నారాయణ, మీసాలవీరబాబు, కాసాని వీరస్వామి పాల్గొన్నారు.

నా జీవితం ప్రజాసేవకే అంకితం

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

బొల్లంమల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



నా జీవితం ప్రజాసేవకే అంకితం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ఆయన పర్యటించగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.అనంతరం బొల్లం మాట్లాడుతూ నేను ఇక్కడే పుట్టాను.. ఇక్కడ పెరిగాను.. నా గతమంతా ఇక్కడే.. భవిష్యత్ అంతా ఇక్కడే... నా జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.మీ బిడ్డగా మరో సారి మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి.. ఆదరించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉంటానని స్పష్టం చేశారు.నేను దాచుకోవడానికి, దోచుకోవడానికి రాలేదని ప్రజాసేవ చేసేందుకు వచ్చానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బుర్ర రజిత వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కంటూ నాగార్జున,నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు ,వెంకటయ్య, కొల్లు సుబ్బారావు, కంటూ శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వీరేశంను గెలిపించండి

• భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నియోజకవర్గం బాధ్యులు దైద రవీందర్, బచుపల్లి గంగాధర్ రావు కోమటిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిరేకల్ మండలం తాటికల్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ దోసపాటి వెంకటనారాయణ నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి వెంట నకిరేకల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలో 12వ వార్డు, మండలంలోని సక్రు తండా, మైనంపల్లి, మరి చెట్టు తండా, మడమడక, దుబ్బ తండా, అంబటోనివాడి గూడెం, చింతబావి, తెలుగుపల్లి, మంగలోనిబావి, తాటికోల్, వైదోనివంపు, కాచారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మవద్దన్నారు. అనంతరం మర్రిచెట్టు తండా, దిండి మండలం ఎర్రగుంటపల్లి, దేవరకొండ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, వడ్త్యా రమేష్ నాయక్, హనుమంతు వెంకటేష్ గౌడ్, నేనావత్ కిషన్ నాయక్, గాజుల ఆంజనేయులు, మారుపాకుల సురేష్ గౌడ్, సర్పంచులు శ్రీను నాయక్, దిప్లా నాయక్, ఇలియస్,గాజుల రాజేష్,వేముల రాజు,తౌఫిక్ ఖాద్రి,బొడ్డుపల్లి కృష్ణ, పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ కూసుకుంట్ల అడ్డా

• ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు గడ్డ కూసుకుంట్ల అడ్డా అని బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలోని నామా పురం, ఇందుర్తి, కొట్టాల, లెంకలపల్లి, కమ్మగూడ, దామెర భీమనపల్లి, వట్టిపల్లి, మర్రిగూడ, రాజపేట తండా, కొండూరు, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. 2014 ముందు మునుగోడు అభివృద్ధి శూన్యమని 2014 ఎన్నికల్లో తాను గెలిచిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. 2018 లో తన ఓటమి అనంతరం అభివృద్ధి ఆగిపోయిందన్నారు. తిరిగి మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత 570 కోట్లతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్,రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్,మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఉద్యమకారుల రాజీనామా

• బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



దేవరకొండ: మొదటి నుంచి తెలం గాణ ఉద్యమాల్లో పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులైన బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బిక్కుమాండ్ల లక్ష్మీ నారాయణ, రైతు విభాగం అధ్యక్షుడు గోపార్ల జంగయ్య, మైనారిటీ అధ్యక్షుడు అబ్బుల హాక్‌తో పాటూ మరో 30 మంది బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కారులకు బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేదని, వేరే పార్టీ నుంచి వచ్చిన వారు పెత్తనం చేస్తున్నారని, విలువలు లేని చోట ఉండలేమని వారు అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యునుస్, సీనియర్ కాంగ్రెస్ నేతలు జాల నర్సింహారెడ్డి, పున్న వెంకటేష్, నజీర్ అహ్మద్, బిష్వాచారి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, అల్లావుద్దీన్ సాయి, సుబ్బు, గార్లపాటి దామోదర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సంపదను పెంచి పేదలకు పంచుతున్న సీఎం కేసీఆర్

• బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర సంపదని పెంచి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు పంచుతున్నారని బీఆర్ఎస్ ఆలేరు శాసనసభ అభ్యర్థి గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ ఆవరణలో నియోజకవర్గస్థాయి వికలాంగుల హక్కుల పరిరక్షణ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపలి. చక్రధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు, నల్లగొండ, సంస్థాన్ నారాయణపురం మునుగోడు ఫ్లోరిన్ పీడిత ప్రాంతమన్నారు. పోలియో నిర్మూలనకు దివ్యాంగుల పేరిట ఇంటి, ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు పంపిణీ పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. 2016లో తన సొంత ఖర్చులతో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి 40 వేల విలువైన వీల్ ట్రై సైకిళ్లను 35 మందికి అందజేసినట్టు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి, డయాలసిస్ సెంటర్ సొంత నిధులు 40 లక్షలు, దాతల సహకారంతో ఏర్పాటుచేసి వ్యాధిగ్రస్తులకు బాసటగా నిలిచానని చెప్పారు. దివ్యాంగుల కోసం భవిత స్కూలు ఏర్పాటు చేసి విద్యానందించడంతోపాటు వినికిడి యంత్రాలు పంపిణీ చేసినట్టు చెప్పారు. వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు దివ్యాంగులను గుర్తిస్తూ రూ. 6వేల పెన్షన్ అందజేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌పోరెడ్డి.శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట. మల్లేశం, గంగుల. శ్రీనివాస్, ఎం సి డైరెక్టర్ పత్తి. వెంకటేష్, వికలాంగుల సభ్యులు నీల. రామన్న, మదర్, రమేష్ ,వాసు, ఫయాజ్, వంగరి.హరికుమార్, సిద్దారెడ్డి,రాజు, బాబురావు,కుమార్, నరసింహారాజు, విజయ్ కుమార్,రమేష్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



తాను గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్రమంత్రిగా పనిచేసిన కాలంలో హుజూర్‌నగర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని, అదే వరవడిని మున్ముందు కూడా కొనసాగిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తన 30 ఏండ్ల సుదీర్ఘ రాజకీయజీవితంలో అనేక పదవులు అనుభవించి తన నియోజకవర్గాన్ని రూ.లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని తెలిపారు.కృష్ణానది మీద రూ.50 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి, ఎస్సారెస్పీ కాల్వ చివరిభూములకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్‌లను ఏర్పాటు చేయడం, రహదారుల విస్తీర్ణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, గూడు లేని నిరుపేదల కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, బైపాస్ రోడ్డు నిర్మాణం, ప్రతి తండా, ప్రతి గ్రామ పంచాయతీని డాంబర్ రోడ్ల ఏర్పాటుతో మండల కేంద్రానికి అనుసంధానించడం తదితర అభివృద్ధి కార్యక్రమాలు తన రాజకీయ జీవితానికి మచ్చుతునకలన్నారు. తనకు మరొకసారి అవకాశం కల్పించి హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపితే స్థానిక కోర్టు భవన సముదాయానికి ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తానన్నారు.అనంతరం ఆయన్ను న్యాయవాదులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, శ్రీనివాసుల రవికుమార్,నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చల్లా కృష్ణయ్య, కుక్కడపు బాలకృష్ణ, చనగాని యాదగిరి, నవీన్‌కుమార్, నాగేష్ రాథోడ్, క్రాంతికుమార్, మహిళా న్యాయవాదులు రేణుకాదేవి, రమాదేవి, ప్రదీప్తి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

నాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



• కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని తుక్కాపురం, కూరెళ్ల, పుల్లాయిగూడెం, రాఘవాపురం, దుప్పెల్లి, నరసాపురం, లింగరాజుపల్లి, పల్లెర్ల గ్రామాల్లో సీపీఐ, టీడీపీల మద్దతుతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పీటీసీ కే నరేందర్ గుప్తా పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ పాపయ్య సర్పంచులు దయ్యాల రాజు, ఎర్ర గీత ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జల్లి రాములు జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు టిడిపి మండల నాయకులు బొబ్బల పద్మా రెడ్డి మండల నాయకులు బత్తిని ఉప్పలయ్య, ముద్దసాని సిద్దులు, పరకాల అంజయ్య, తండ నరసింహ, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించండి

• రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ - భువనగిరి



నియోజకవర్గ కేంద్రం అయిన భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో బొమ్మాయిపల్లి, టీచర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, బాహర్ పేట, ఎల్బీనగర్, వంజరివాడ, రాంనగర్ కాలనీలలో అభ్యర్థి కొండమడుగు నర్సింహ ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మల్టీస్పెషలిటీ ఆసుపత్రి, భువనగిరి చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ చేస్తానని చెప్పి చేయలేదన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేక, స్టడీ ఉచిత కోచింగ్ సెంటర్లు లేక అనేకమంది నిరుద్యోగులు డబ్బులు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారన్నారని తెలిపారు. ఇప్పటికీ డిగ్రీ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హైదరాబాదుకు వెళుతున్నారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామన్నారు. భువనగిరి నియోజకవర్గం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు రఘుపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, పార్టీజిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్, మున్సిపల్ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి చింతల శివ పర్వత బాలకృష్ణ,బండి రవి,బండి రాములు,పెంట రెడ్డి,కల్లూరి నాగమణి,దండు స్వరూప, మాటూరి కవిత చింతల సత్యనారాయణ ,అంబటి లలిత, గడ్డం వాణి, ఈర్ల కార్తీక్, ఎంబాడి సాయి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | నవంబర్16, 2023 | www.navatelangana.com

భువనగిరి అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా

- కమ్యూనిస్టుల పోరాటాల ద్వారానే పిలాయిపల్లి కాలువ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి



భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిపై అధికార పార్టీ ఎమ్మెల్యే చర్చకు సిద్ధమా..అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సవాల్ విసిరారు. మంగళవారం రాత్రి పిలాయిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి చెరువును మినీట్యాంక్ బండి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని నేటికీ చేయలేదన్నారు. పోచంపల్లి దత్తత తీసుకుని ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. చెరువులో మట్టి మున్సిపల్ ప్రభుత్వ భూములను అమ్ముకున్న నాయకులపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు రెండుసార్లు నమ్ముకుని శాసనసభకు పంపిస్తే ఒక్కరోజైనా ఈ ప్రాంత ప్రజల కోసం అసెంబ్లీలో మాట్లాడారా అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్ని కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా వచ్చినవే అన్నారు. కమ్యూనిస్టులు పోరాటాలు చేయడం వల్ల గీత, నేత కార్మికుల పెన్షన్ పథకం వచ్చిందన్నారు. సీపీఐ(ఎం) పోరాటాల ద్వారా పిలాయిపల్లి కాలువ మరమ్మతుల పేరుతో క్రాప్ హాలిడే ఇచ్చి రైతులను కోట్లాది రూపాయలు నష్టం కలిగించిందన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి నియోజక వర్గ అభ్యర్థి కొండమడుగు నరసింహ విద్యార్థి దశ నుండి పేద ప్రజల హక్కుల కోసం జైలుకు వెళ్లినవారన్నారు. నక్షత్రం గుర్తుకు ఓటేసి కొండమడుగు నర్సింహను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డ వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి, ప్రసాద విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి ,అందెల జ్యోతి ,అశోక్ ,మంచాల మధు, బిక్షపతి, జంగయ్య , తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి'

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయనిబీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం, లప్ప నాయక్ తండ, రాళ్ల జనగాం, జంగంపల్లి, మైలారు గడ్డ తండా, మల్లాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిందన్నారు. రైతులకు సంక్షేమాన్ని కలిగించే రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ వంటి పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూర అనురాధ, ఆ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, జంగంపల్లి సర్పంచ్ గుండ్ల సరిత మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్, వార్డు మెంబర్ మాటూరి మమతా శేఖర్, ఎంపీటీసీ కాల్నే ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సున్నం లక్ష్మయ్య, వార్డు మెంబర్లు మంజుల, గుండ్ల సుమతమ్మ, రామాచారి, ఆందాల నరసింహ, బాలమ్మ, సున్నం నరేష్, వెంకటేశం, బద్దం రామ్ రెడ్డి, గుండు జాంగిర్, మల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే బీరు మల్లయ్య, ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవులు, గోపి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సునీతని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుధవారం పట్టణంలోని పలు వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాబీఆర్ఎస్ ప్రభుత్వం తోనే పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి కారు గుర్తుపై ఓటేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పో రెడ్డి. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బోట్ల. పరమేశ్వర్, ఆత్మ చైర్మన్ జల్లి. నరసింహులు,ఏం సి డైరెక్టర్ పత్తి.వెంకటేష్,మహిళా అధ్యక్షురాలు సిస. మహేశ్వరి, మరిగాడి. సుజాత, కటకం. సునీత, రామకృష్ణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలు,పోలీసుల కవాతు

నవతెలంగాణ-గుండాల

శాంతి భద్రతల పరిరక్షణలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలంటు కేంద్ర సీఐఎస్ఎఫ్ బలగాలు,స్థానిక పోలీసులతో కలిసి మండల కేంద్రంతో పాటు తుర్కలశాపురం,పెద్దపడిషాల గ్రామాల్లో కవాతు నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ఐ డి యాకన్న మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా ప్రజలు సహకరించాలని,ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా,ప్రశాంత వాతావరణంలో మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ బలగాలు పోలీస్ సిబ్బంది నరేష్,సైదులు,లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు వివరిస్తూ ప్రచారం

నవతెలంగాణ-వలిగొండరూరల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టేకుల సోమవారం, చిత్తాపురం, అరూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన 6 హామీలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేగూరి బిక్షపతి, పాశం సత్తి రెడ్డి, చేగురీ మల్లేశం,కంకల కిష్టయ్య, బుర్ర నర్సింహా, బత్తిని సహదేవ, కుందారపు కొమురయ్య పల్లెర్ల రాజు, పబ్బు సురేందర్, కాసుల వెంకన్న, మల్లికార్జున్, చిత్తాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పీసరి వెంకట్ రెడ్డి, యూత్ నాయకులు కొంతం నవీన్, బడక సతీష్, మంద మచ్చ గిరి, పిసరి ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)దే

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-బీబీనగర్



ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తున్న చరిత్ర సిపిఎం పాటిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మూసి ప్రక్షాళన కోరుతూ పోరాటం నిర్వహించామన్నారు. ప్రజలు, సమస్త కార్మికులు, ఉద్యోగులు సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టంటం వెంకటేష్, మండల కమిటీ సభ్యులు ఎల్లంమ్మల సత్యనారాయణ, నాయకులు బండారి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల పర్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల. ఐలయ్య సమక్షంలో అలేరు మండలం కొలనుపాక,నుండి అలేరు పట్టణం బిఆర్ఎస్ ఉద్యమ నాయకురాలు,విజయలక్ష్మి,భవానీ,క్రాంతి నగర్ నుండి మధు ఆపార్టీ సెక్రటరీ తో పాటు,మాజీ వార్డు మెంబర్ శ్రీకాంత్, అలేరు ఏడో వార్డు మహిళ,అధ్యక్షురాలు,తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం మహిళ ఉపాధ్యక్షురాలు.చింత కింది, రేణుక, వేణు,మందనపల్లి గ్రామం నుండి,శివాలాల్ తాండ,కందిగడ్డ తాండ, బహుధుర్ పేట గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య, సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య ని గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు.

కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించండి : కీర్తిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కీర్తి రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోని ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. మహిళా సాధికారిక కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ చేతి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీస్కుంట సత్యనారాయణ చల్లగురుగుల రఘుబాబు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధుతో పాటు వరికి రు.500ల బోనస్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధుతో పాటు రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్ కు రు.500 ల బోనస్ ఇవ్వనుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సర్నేనిగూడెం, వెల్లంకి, నిధాన్ పల్లి గ్రామాలలో చేయి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుతున్నారని బిఆర్ఎస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆర్భాటంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సర్పంచ్ గుత్త నరసింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, మందడి ఉదయ్ రెడ్డి, పున్న రమేష్, గంగుల వెంకట రాజా రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఫజల్ బేగ్ దొమ్మాటి లింగారెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు నకిరేకంటి గణేష్, ఎండి రేహన్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్ పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమ బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మాడుల ప్రభాకర్ రెడ్డి అన్నారు .భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోబీఆర్ఎస్ పార్టీలో చేరారు . పార్టీలు చేపట్టిన అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ని గెలిపించాలని , అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోముల మల్లారెడ్డి, మేకల ప్రభాకర్ రెడ్డి, హమాలి సంఘం అధ్యక్షులు వారాల అంజిరెడ్డి , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎర్రవోలు సత్యనారాయణ ఉన్నారు. ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పైల శేఖర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలన్నారు. రేవలపల్లిలో రైల్వే శేఖర్ రెడ్డిని గెలిపించాలని టిఆర్ఎస్ నాయకులు ఇంటింటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రావుల అనిల్, ఏనుగు యాదిరెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్లతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం

- కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ

నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు రేవతిశ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, భీమగోని మల్లేశ్, గంట నరేంద్రసాగర్, రెడ్డగోని మల్లేశ్, పోలోజు శ్రీనివాస్‌చారి, గోశిక నర్సింహా పాల్గొన్నారు.



19న చౌటుప్పల్‌లో రోడ్ షో

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 19న చౌటుప్పల్ పట్టణంలో రోడ్ షోకు జయప్రదం చేయాలని ఎండి.జహంగీర్ తెలిపారు. చౌటుప్పల్ మండలం మందుల గూడెం గ్రామంలో బుధవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ షోకు ముఖ్యఅతిథిగా ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి,మాజీ రాజ్యసభ సభ్యులు పెనుపల్లి మధు హాజరవుతున్నారని తెలిపారు.కార్మిక పక్షపాతి పేద ప్రజల ఆశాజ్యోతి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి, ఆ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,బండారు నరసింహ,గంగాదేవి సైదులు,ఎండి పాషా,గుంటోజు శ్రీనివాస్ చారి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నాయకులు పల్లె మధు కృష్ణ,చిర్క సంజీవరెడ్డి, రామేశ్వరి,బోదాస్ వెంకటేష్,గోవర్ధన్, మందోల్లగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి జిల్లాలో.... రేసులో 408 మంది

మొదటిపేజీ తరువాయి...

ఈవీఎంలు ఉండనున్నాయి. దేవరకొండ, నాగార్జునసాగర్, తుంగతుర్తి నియోజవర్గాల్లో ఒక్కటే ఈవీఎం ఉండనుంది. పోటీలో ఉన్నవారు నేటి నుంచి ఆయా నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేయనున్నారు. నేపథ్యంలో ఊరువాడ పల్లెల్లో ఎన్నికల ప్రచారం మార్మోగనుంది.

నల్గొండ జిల్లాలో....

నల్గొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో బుధవారం 79 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇక 276 మంది పోటీలో ఉండబోతున్నారు. నల్గొండలో ఐదుగురు ఉపసంహరించుకోగా 31 మంది పోటీలో ఉన్నారు. దేవరకొండలో 13 మంది పోటీలో ఉండగా మునుగోడులో 39 మంది మిర్యాలగూడలో 23 మంది, నాగార్జునసాగర్‌లో 15 మంది, నకిరేకల్ లో 23 మంది పోటీలో ఉన్నట్టు అధికారులు తెలిపారు.

సూర్యాపేట జిల్లాలో.. 32 నామినేషన్లు ఉపసంహరణ
పోటీలో 92 మంది అభ్యర్థులు

జిల్లాలో 154 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా ముందుగా తిరస్కరణలో 30 నామినేషన్లు కాగా ఉపసంహరణలో మరో 32 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 92 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. హుజూర్ నగర్ నియోజక వర్గంలో 11 అభ్యర్థులు , కోదాడ 2, సూర్యాపేట 12, తుంగతుర్తి లో 12 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ చేసుకోగా సూర్యాపేటలో 20 మంది, తుంగతుర్తి లో 14 మంది, కోదాడలో 34 మంది, హుజూర్‌నగర్ లో 24 మంది మొత్తం 92 అభ్యర్థులు పోటీలో ఉన్నారు. త్వరలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల నిబంధనల మేరకు గుర్తులను కేటాయించనున్నారు. అభ్యర్థులు ప్రచారం సమయంలో ఎన్నికల నిబంధనలు తప్పక పాటిస్తూ సహకరించాలని, జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండాక్ట్ అమలులో ఉన్నదని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

భువనగిరిలో ఆరుగురు, ఆలేరులో ఒకరు నామినేషన్ల ఉపసంహరణ. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గం ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. వల్లం దాస్ ఆదినారాయణ, మాధవరెడ్డి మద్దూరి, దేవరకొండ నరసింహ చారి, జిన్నా మల్లేశం, మూడవత్ సునిత, పంజాల సురేష్, ఆలేరు నియోజకవర్గం నుంచి మూడవత్ సునీత తమ నామినేషన్ను ఉపసంహరించుకున్నారు. భువనగిరిలో పోటీలో19 మంది ఉన్నారు ఆలేరులో పోటీలో21మంది ఉన్నారు.

కంటతడి పెట్టుకున్న పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట నియోజకవర్గం నుండి టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ చివరి రోజు బుధవారం కాంగ్రెస్ పరిశీలకులు చౌదరి, రాష్ట్ర నాయకులు మల్లు రవి లు నేరుగా పటేల్ రమేష్ రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించారు. 2024 ఏప్రిల్ లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. ఈ విషయంపై ఎన్నికల పరిశీలకులు చౌదరితో పాటు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని మీడియా ముందు వెల్లడిస్తుండగా పటేల్ రమేష్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. తన చిరకాల కోరిక ఎమ్మెల్యేగా కావాలని కానీ నాయకుల తీరువల్ల ఆ కల నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ముందే కంటతడి పెట్టగా మల్లు రవితోపాటు అనుచరులు ఓదార్చారు. భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తామని అధిష్టానం భరోసా ఇవ్వడంతో నల్గొండ నుంచి కొండేటి మల్లయ్య నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు.

సీపీఐ నుండి కౌన్సిలర్ అనిల్ బహిష్కరణ

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట మున్సిపల్ 9వ వార్డ్ కౌన్సిలర్ అనిల్ ను సీపీఐ నుండి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ నుండి గెలుపొందిన అనిల్ కమిటీలకు తెలియకుండానే బిఆర్ఎస్ లో చేరాడు అన్నారు.టిఆర్ఎస్ పార్టీ ఆర్థిక ప్రలోభాలకు లోబడి గెలిపించిన పార్టీకి అన్యాయం చేశారని తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా వార్డులో అభివృద్ధి పనులు చేయడంలో కూడా ఆయన విఫలమయ్యాడని పైరవీలు చేసి అక్రమ సంపాదనకు అలవాటుపడ్డాడని విమర్శించారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లులక్ష్మిని గెలిపించండి

నవతెలంగాణ-గరిడేపల్లి

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో ఆ పార్టీ మండల సమావేశంలో వారు మాట్లాడారు.ఈనెల 30న జరుగుతున్న శాసనసభలో ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి మల్లులక్ష్మిని గెలిపించాలని కోరారు.శాసనసభలో కమ్యూనిస్టుల లోటు గత శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు.ఐదేండ్లలో శాసనసభ వేదిక మీద ప్రజా సమస్యల చర్చ ,ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలన్నారు.కానీ కమ్యూనిస్టులు లేని ప్రతిపక్షానికి పెద్దగా తేడా లేదని తెలిసిపోయిందన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్కె.యాకుబ్, తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం, బొల్లిపల్లి శ్రీనివాస్, వెంకయ్య, రామ్మూర్తి, వీరస్వామి, వెంకన్న, జుట్టుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం

మొదటిపేజీ తరువాయి...

పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మహిళలు మంగళ హారతులు పడుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కొత్తగా ఏమీ లేదని ప్రజలు గుర్తించాలన్నారు. దాన ధర్మాల ముసుగులో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజ స్వరూపం ఈ ఎన్నికల్లో బట్టబయలైందన్నారు. సొంత పార్టీ టికెట్ కేటాయించక ముందే నామినేషన్ వేసి తన అధికార దాహాన్ని ప్రదర్శించాడని విమర్శించారు. తాను కౌన్సిలర్ గా గెలిచిన వార్డునే చక్కదిద్దుకోలేని ఆయన నియోజకవర్గ మొత్తాన్ని ఏ మేరకు ఉద్ధరిస్తాడో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేయలేకపోయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అసెంబ్లీలో ప్రజల కోసం ఏం మాట్లాడుతాడు.. ఏం పోరాటం చేస్తాడు అని జూలకంటి ఎద్దేవా చేశారు . కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు దందాలు చేసి మిర్యాలగూడను దోచుకోవడానికే ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా చట్టసభల్లో ప్రజా గొంతుక వినిపించే అందరివాడుగా ప్రజలు తనను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని. మిర్యాలగూడ గడ్డపై మరోసారి ఎర్రజెండా ఎగరటం ఖాయమని జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్ చౌగాని సీతారాములు, సైదమ్మ, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలేపల్లి గోవింద్ రెడ్డి,రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో 28,87,621 మంది ఓటర్లు

మొదటిపేజీ తరువాయి...

మహిళలున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఓట్ల వివరాలు...

నల్గొండ జిల్లాలో..

	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
దేవరకొండ	127181	124425	16	251622
సాగర్	114752	118640	20	233412
మిర్యాలగూడ	113911	117455	25	231391
నల్గొండ.	119434	124972	54	244460
మునుగోడు	126223	126421	4	252648
నకిరేకల్.	124668	125876	3	250547
మొత్తం.	726169	737789	122	1464080

సూర్యాపేట జిల్లాలో...

హుజర్‌నగర్	120684	126889	18	247592
కోదాడ	118039	123509	15	241554
సూర్యాపేట	118446	123336	17	241799
తుంగతుర్తి	127578	127431	8	255017
మొత్తం.	484747	501157	58	985962
భువనగిరి నియోజకవర్గంలో	1,07618	1,09322	1	2,16,941

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ లో చేరికలపర్వం కొనసాగుతుంది బుధవారం యాదగిరిగుట్ట సిపిఐ కౌన్సిలర్ అనిల్ తో పాటు గుండాల మండలం మాసన్ పల్లి తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి ఆత్మకూరు మండలం లింగరాజుపల్లి బొమ్మలరామవరం మండలం నాగినేని పల్లి బొమ్మరం మండలం కేంద్రం నుండి సుమారు 500 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీ లో చేరిన వారందరికీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టీల చెరిన వారిలో ఎలిపెద్ది లక్ష్మారెడ్డి, కన్నెబోయిన ఉదయ్ ,పైసా మల్లికార్జున్ ,కేసరి నర్సింహులు ,నల్ల బాలయ్య ,మెట్టు కనకారెడ్డి ,మెట్టు అనంతరెడ్డి ,నెల్లూరు సురేందర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామ చంద్రారెడ్డి,పల్లెపాటి సత్య నారాయణ ,సుధాగాని హరి శంకర్ పెలిమెల్లి శ్రీధర్ ,తాళ్లపల్లి నాగరాజు ,ఆవుల సాయి తదితరులు ఉన్నారు.



నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

● కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాల

పార్టీలు మారే అభ్యర్థులకు ఓటు వేసే కంటే నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి దోహద పడుతుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్లగొండ చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. నేరడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రమాదకరమైన రాజకీయాలు నడుపుతుందని విమర్శించారు. పేదల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) చట్టసభల్లో ప్రజల పక్షాన తమ వానిని వినిపించాలని ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. కష్టజీవుల హక్కులను కాపాడడం కోసం ప్రపంచమంతా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, పోరాటాల ద్వారానే



సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా నాయకులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఆరూరి శ్రీనివాసులు, నాయకులు శీలా రాజయ్య, మాజీ ఎంపీపీ జొర్రీగల శ్రీనివాసులు, గ్రామ నాయకులు కందగట్ల గణేష్, పిల్లలమర్రి లక్ష్మయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి, ఆలోచించి ఓటు వేయండి

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.భాస్కర్‌రావు

నవతెలంగాణ-దామరచర్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆలోచించి ప్రతి ఒక్కరు ఓటువేయలని మిర్యాలగూడ బీఆరెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ భాస్కరరావు అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా , దుద్యా తండా , బాల్యా తండా , పెద్ద తండా , కె జె ఆర్ కాలనీ ,దంజ్యా తండా, కేతవత్ తండా, నిమ్య తండా, తూర్పు తండా, బాలాజీ నగర్ తండా, గణేష్ పహాడ్, తాళ్ల వీరప్పగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రగతి యాత్రలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం గా మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లు , కాల్వలు ,బిటి రోడ్డు ,విద్యుత్ ,విద్యా ,వైద్యం వంటి వసతులను కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు పై ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మార్కెట్ చైర్మన్ బుచ్చయ్య, వైస్ చైర్మన్ విరకోటిరెడ్డి, జెడ్పిటీసీ లలిత



హతిరామ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజికన్యాయం, సంక్షేమం సాధ్యం

● కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం, సంక్షేమం



సాధ్యవుతుందని కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడపర్తి, రామకృష్ణాపురం, పెంచికలపహాడ్, రామచంద్రాపురం, చీమల కొండూరు, ముస్తాల పెళ్లి, వీరవెల్లి చందుపట్ల బండ సోమవారం గ్రామాలలోఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. గ్రామ గ్రామాన మహిళలు, పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీ కార్డు పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణను ఇచ్చింది తల్లి సోనియమ్మ అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా మకు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా ఇప్పటివరకు చెక్కుచెదరలేదని, కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు నిర్మించిన పిల్లర్లు కుంగిపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఎల్లంల జంగయ్య యాదవ్, సర్పంచులు జీలుగు కవిత సతీష్ పవన్, నానం పద్మ కృష్ణ గౌడ్, తంగలపల్లి కల్పనా శ్రీనివాసచారి, ఎంపీటీసీ పాశం శివానంద్,వల్లందాసు ఆదినారాయణ, చిన్నం శ్రీనివాస్, చిన్నం బాలేశ్వర్, సురుపంగ చందు, సుక్క స్వామి, ఎడ్ల శ్రీనివాస్, కోట పెద్ద స్వామి, మహిళలు, కార్యకర్తలు, ఎన్ఎస్ యు ఐ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, సబ్‌ప్లాన్ ఊసేత్తని బీఆర్ఎస్

● ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల ముందు మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు మైనార్టీ సబ్ ప్లాన్ వక్షోడు జ్యుడిషియరీ హోదా కల్పిస్తామని గత సాధారణ ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు హామీలు



ఇచ్చి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికొదిలేసిందని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్ విమర్శించారు. బుధవారం ఆవాస్ జిల్లా కమిటీ సమావేశం దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మళ్లీ ఎన్నికల ముందు మైనార్టీలను ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారన్నారు. పది సంవత్సరాల కాలంలో మైనార్టీలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఆర్థికంగా అత్యంత దయనీయ పరిస్థితులలో మైనార్టీ కుటుంబాలు నెటి మైనార్టీలకు విద్యా ఉద్యోగ ఉపాధి కల్పనలో 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్ గౌరవ అధ్యక్షులు ఎస్ కె లతీఫ్ యాదగిరిగుట్ట కోఆప్షన్ సభ్యులు ఎండి.యాహుబ్, ఎండి. లతీఫ్, షేక్ఇమామ్, ముక్తార్ హుస్సేన్, ఎండి మక్బూల్, ఎండి బద్రుద్దీన్, ఎండి సలీం, ఎండి జహంగీర్, మీర్ యూసుఫ్ అలీ పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

● బీఆర్ఎస్‌హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. బుధవారం నేరేడుచెర్ల మండలం చిల్ల పల్లి, బురుగుల తండా సోమవరం,ముకుందాపురం, యల్లారం, దాచారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు పార్టీ మీద ప్రేమ ఉంది.గులాబీ జెండాని గుండెలకు హత్తుకున్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో ప్రతి బజారుకి సీసీలు, నూతన డ్రయినేజీలు, రోడ్లు వేయించానన్నారు. గత నాయకులు సోమవారం,ముకుందా పురం, యల్లారం లాంటి గ్రామాలకు ఎన్నడూ రాలేదన్నారు.ఊర్లను, మనుషులను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏనాడూ గుర్తు పట్టడన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎలక్షన్ ఇన్‌చార్జి రమణానాయక్, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, చెన్నబోయిన సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, ఎంపీపీ లక్కుమల్ల జ్యోతి, మార్కెట్ చైర్మెన్ నాగేండ్ల శ్రీధర్, సర్పంచులు పల్లెపంగ నాగరాజు, రోజా నాగునాయక్, వాణిశ్రీ రామ్మూర్తి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,పీఏసీఎస్ చిల్లపల్లి చైర్మెన్ అనంతు.శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, ఎల్లబోయిన లింగయ్య, రాచకొండ శ్రీనివాసరావు, వల్లంశెట్టి రమేశ్‌బాబు, నారాయణ పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా మర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అనాజ్ పూర్, రెడ్డి నాయక్ తండా, పచ్చర్ల బోడు తండా, ఆకుతోట బావి తాండ, సురేపల్లి, బొల్లెపల్లి,సిరివేణి కుంట, పెంచికల్ పహాడ్, రామచంద్రా పురం, బండ సోమారం, గౌస్ నగర్, తుక్కాపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు,నాయకులు, పాల్గొన్నారు.



చెక్‌పోస్టుల్లో పకడ్బందీగా తనిఖీ చేయాలి

● ఆబార్కీ శాఖ ద్వారా 3.40 కోట్ల అక్రమ మద్యం సీజ్

● కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన అన్ని చెక్‌పోస్టలలో మరింత నిఘా పెంచామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేయడం జరుగుతుందని,సంబంధిత బృందాలు నిఘా మరింత పెంచాలని సూచించారు. జిల్లాలో ఉన్న బ్యాంక్‌లలో జరిగే లావాదేవీలు అలాగే డిజిటల్ లావాదేవీలపై గట్టి నిఘా ఉంచి లావాదేవీల రోజువారీ వివరాలు అందించాలని సూచించారు. గృహోపకరణాలు, వస్త్ర దుకాణాల గోదాముల్లో తనిఖీలు ఎక్కువ చేస్తూ స్టాక్‌ను పరిశీలించాలని సూచించారు.ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములు నిఘాను ఉధృతం చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు గ్రీవెన్సు కమిటీ వద్ద 162 కేసులకు సంబంధించి ఉన్న నిల్వ నగదు, ఇతర వస్తువుల విలువ రూ. 4,55, 48, 786లలో పై. డి.జి.సి ద్వారా విడుదల చేసిన 127 కేసులలో నగదు రూ 1,99,24,420 , బంగారం , వెండి, 3 కేసులకు సంబంధించి వస్తువుల విలువ రూ.27,56,200, ఇతర వస్తువుల 17 కేసులలో నగదు విలువ రూ. 88,71,858, మొత్తం 147 కేసులలో విడుదల రూ. 3,15,52,478 జరిగిందన్నారు.అదేవిదంగా ఐటీ శాఖకు రిఫర్ చేసిన 3 కేసుల నగదు విలువ 1,21,95,226 అలాగే డీజీసీ పెండింగ్ 3 కేసు నగదు విలువ రూ.5,49,732 కలవని అలాగే 9 కేసులకు సంబంధిత వారు అప్పీళ్లు చేసుకోనందున బంగారం, వెండి, నగదు ఇతర వస్తువులకు సంబంధించి రూ. 12, 51,350 డీజీసీ ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. అలాగే ఎక్సైజ్ శాఖ ద్వారా ఇప్పటివరకు 568 కేసులు నమోదు చేశామని, 282 మందిని అరెస్ట్ చేశామన్నారు.అక్రమ మద్యం 52,425 లీటర్ల మద్యం పట్టుకున్నామని దాని విలువ రూ. 3, 40, 46, 665 ఉంటుందని అలాగే 33 వాహనాలు సీజ్ చేశామని తెలిపారు.30 వాహనాలు స్వాధీనం



చేసుకున్నామని తెలిపారు.సీవిజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, ఆర్ఎంఎస్‌బీఐ జ్యోతి, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఎల్‌డీఎం బాపూజీ, సీడీఓ యాదగిరి, డీసీఓ శ్రీధర్, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పైచదువుల కోసం ల్యాప్‌టాప్ బహూకరణ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ ఉద్యమకారుడు కొల్లోజు శ్రీనివాస్ కుమారుడు మణికంఠ ఐఐటి అస్సాంలో బీటెక్ సివిల్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్నాడు ఇతని చదువుకు తండ్రి శ్రీనివాస్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి విద్యార్థి తండ్రికి లాప్టాప్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి, కూతురు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పేద ప్రజల కోసం నిరంతరం తపించే నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి కోరారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం నలగొండ పట్టణం 33, 34 వార్డులలోని న్యూ తిరుమల నగర్, మీర్బాగ్ కాలనీ, వీటి కాలనీలలో కూతురు శ్రీనిధితో కలిసి ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఆరు గ్యారంటీ స్కీం కరపత్రాలు అందజేస్తూ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, అబ్బగోని కవిత, గుమ్మల జానకి, కేసాని కవిత,ఎగ్గడి సుజాత, అబ్బగోని కవిత, బీరం స్వాతి, వంగాల సుమతి, జూలకంటి స్వాతి, మాధవి, జ్యోతి, రేగట్ట లింగస్వామి, ఊట్కూరి యాదగిరిరెడ్డి,అలుగుబెల్లి వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎం.విక్రమ్, శేఖర్ రెడ్డి కృష్ణ లవ కుమార్ అంకిరెడ్డి పాల్గొన్నారు.

'హామీలను ప్రశ్నిస్తే దాడులా ?'

నవతెలంగాణ-చింతపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియాలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రశ్నిస్తే బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణల శ్రీధర్ రెడ్డిపై దాడులు చేయడం దారుణమని ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా బహిరంగ సభకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సాగర్ నియోజకవర్గ ప్రజలను మరోసారి మాయమాటలతో మోసపుచ్చుడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎందుకు మా నియోజకవర్గానికి వస్తున్నారని అడగడం కోసం ఆ నియోజకవర్గ ప్రజల పక్షాన నల్గొండ జిల్లా బీజెపి అధ్యక్షులు ప్రశ్నించడానికి అడ్డుకుంటే సమాధానం చెప్పే చేతకాక ఓడి పోతున్నామని అసహనంతో ఉన్న బీఆర్ఎస్ గుండాలు విచక్షణ రహితంగా ప్రజాస్వామ్యాన్ని కూనీచేస్తూ ఒక జాతీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు అని కూడా ఇంకితజ్ఞానం లేకుండా దాడి చేయడం సిగ్గుచేటన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూరు

చండూరుకు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు తిరందాసు రామచంద్రం(70) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని బుధవారం చేనేత పరిరక్షణ సేవాసమితి(సిపిఎస్) సభ్యులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రూ.10 వేలు పంపించారు. వాటిని చేనేత పరిరక్షణ సేవాసమితి (సిపిఎస్) అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ మృతుని భార్యకు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కోడి వెంకన్న రూ.5000 సహాయం చేశారు. మరో కౌన్సిలర్ గుంటి వెంకటేశం 50 కిలోల బియ్యాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ ,సంగేపు శ్రీను, వర్కాల విజయకుమార్, చెరుపల్లి నరేష్ పాల్గొన్నారు.

బాలునాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రస్తుత ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ప్రజలు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గుమ్మడవల్లి మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్‌లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇస్లావత్ రవి, రాజు, శంకర్, నాగ, రాజేందర్, పరమేష్, రాజ, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని గొడకొండ గ్రామానికి చెందిన వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న కారు గుర్తుకు వేసి మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొడుకొండ్ల వెంకటేశ్వర స్వామి ఆలయం ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్, ఉప సర్పంచ్ కట్కూరి నారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్,కొడిదుట్టి లక్ష్మణ్,చింతల మదారు,గడ్డం శేఖర్, పల్లేటి కృష్ణ, పల్లపు కొండల్, తమ్మడగొని జంగయ్య, తమ్మడగొని నాగరాజు, గజ్జి కృష్ణ, బండి శివ, పల్లపు విష్ణు, పల్లపు రాజేష్, మాదారం శేఖర్, పల్లపు సిద్దు, కేశగోని లక్ష్మణ్, తమ్మడగొని గిరీష్, మాదగోని మదారు, సురిబి యాదయ్య, వల్లపు శ్రీను, అండా స్వామి ఉన్నారు.

ప్రజాస్వామ్య ,సామాజిక శక్తులను గెలిపించాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈ ఎన్నికల్లో ప్రజలు సామాజిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు కూడా పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వాళ్ళ హక్కుల సాధన కోసం కృషి చేసేటటువంటి ప్రజాస్వామ్య సామాజిక శక్తులకు మాత్రమే ఓట్లు వేయాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్నేళ్లు పరిపాలించినా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల శాఖ కార్యదర్శి ఎర్ర వెంకటయ్య, సత్యనారాయణ, జయమ్మ, అలివేలు, సరిత, చెన్నమ్మ, మరియమ్మ, లక్ష్మమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

మోసపోతే 60 నెలలు గోస పడాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



చుక్క ముక్క నోటుకు మోసపోతే 60 నెలలు గోస పడాల్సిందేనని ధరణి వ్యవస్థను తొలగించి దళారి వ్యవస్థను పెంచడమే కాంగ్రెస్ ధ్యేయం అని బీఆర్ఎస్ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రాజ్యంలో చీకటిమయమే ఉండేదని, అందుకే ప్రజలను మోసం చేసి కమీషన్ల డబ్బుతో పొట్టలు నింపుకున్నారని ఎద్దేవా చేశారు. తప్పతాగి జూబ్లీహిల్స్‌లో ఉండేటోడు నల్గొండకు ఏం చేస్తాడు. డబ్బు సంచులతో వస్తుండూ ఈసారి నల్గొండకే రాకుండా డిపాజిట్ లేకుండా ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోన రవీందర్ రావు, మండల ఇంఛార్జి కటికం సత్తయ్య గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోతి శ్రీనివాస్, ఎంపీపీ కలీంపాషా, వైస్ ఎంపీపీ శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమంత్ నాయక్, మండల అధ్యక్షుడు ఐతగోని యాదయ్య, జడ్పీటీసీ చిట్లం వెంకటేశం, ఎంపీటీసీ లు తలారి జగాల్, కర్నాటి పద్మ శ్రీనివాస్, సర్పంచులు కరుణశ్రీ రవీందర్, పులకరం మారమ్మ, యాదయ్య, బండమీది రాము, గుండెబోయిన రామలచ్చయ్య, పగిల్ల యాదయ్య పాల్గొన్నారు.

నాంపల్లిలో రాజగోపాల్‌రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-నాంపల్లి

సాధారణ ఎన్నికల సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటిసారిగా బుధవారం నాంపల్లి మండలంలోని నేరళ్లపల్లి, దామెర, నెమిళ్ళ గూడెం, చిట్టెం పహాడ్, వడ్డేపల్లి, స్వాములవారి లింగోటం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని మునుగోడు నియోజకవర్గం నుండి తనను తనని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే యాదయ్య, మేళ్లవాయి సర్పంచ్ మైవమ్మ నారాయణ, ఇతర పార్టీల కార్యకర్తలు రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రచార కార్యక్రమంలో ఆయనతో పాటుగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్, సర్పంచ్ లు ఏరెడ్ల మంజుల నారాయణరెడ్డి, దామెర యాదగిరి, అంగిరేకుల పాండు, అబ్బనబోయిన చంద్రమౌళి యాదవ్, నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్, సీనియర్ నాయకుడు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, సిపిఐ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

నవతెలంగాణ-పెద్దవూర



బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని సీపీఐ మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను, ప్రైవేటీకరణ చేస్తూ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. తెలంగాణలో ఇండ్లు ఇవ్వక రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్‌కార్డులు జారీచేయాలన్నారు. రైతు బంధు మంత్రులు, ఎంఎల్‌ఏ లు బడా రైతులకు వరంగా మారిందే తప్పు చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. అందుకే ఈసారి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని సాగర్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ గెలుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహమ్మా రెడ్డి, గడ్డం పల్లి బిక్షం రెడ్డి, సత్యం, వెంకటయ్య, రొయ్య రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి: బాలరాజు

నవతెలంగాణ-నకిరేకల్

టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన కాలంలో రాష్ట్రమంతా కటిక చీకట్లు ఉండేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందడంతో పాటు ప్రతి ఒక్కరూ ఆర్థిక పరిపుష్టి సాధించిన దిశగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరేశం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మోదిని గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తే పార్టీ ప్రవేశపెట్టి ఆరు పథకాలను ఇంటింటికి వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మబలిదానాలు విద్యార్థులవి.. కేసీఆర్ కుటుంబానికేమో రాజకీయ ఉద్యోగాలు

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-చివ్వెంల

విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకొని తెలంగాణ సాధించుకుంటే కేసీఆర్ కుటుంబానికి మాత్రం రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ అన్నారు.బుధవారం మండలంలోని ఖాశీంపేట, దురాజ్‌పల్లి, తిమ్మాపురం, మోదిన్ పురం, జగ్గుతండాతో పాటు పలుతండాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాల కోరు మాటలతో గ్రామాలకొచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ధైర్యంతో ఎదిరించిన సూర్యాపేట రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయిల కాళ్లు కడుగుతున్నానని తెలిపారు. మా తల్లిదండ్రులు, ఆడపడుచుల స్థానంలో ఉన్నవారి కాళ్లు కడిగి ఆశీ ర్వాదం తీసుకుంటున్నానని ఇందులో తప్పేముందని ప్రశ్నించారు.గతంలో మన ప్రజలు అవగాహన లేక ఓట్లు వేశారని, కానీ ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు కావడంతో ఇక వారి ఆటలు చెల్లవన్నారు.నియోజకవర్గంలో కూలిన పెంకిటిల్లు,తరుబాలు కట్టిన రేకులకొట్టాలు దర్శనమిస్తున్నాయి తెలిపారు.ఇదేనా డబుల్‌బెడ్రూం ఇళ్ల అభివృద్ధి అని ప్రశ్నించారు.ఓటు అనే వజ్రాయుధంతో మన తలరాతను మార్చుకుందామని తెలిపారు.ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, సర్పంచులు బోడబట్లసునీత శ్రీను,కేశబోయినమల్లయ్య,సుంకరబోయినరాజు, దేశబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.





తిరుమలగిరిలో..

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో తిరుమలగిరి, నాగారం మండలం పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరాయి పాలన వద్దు స్వయంపాలన ముద్దు ప్రాంతీయ బిడ్డకు పట్టం కట్టి..పరాయివ్యక్తి పాపం పాలనకు అంతం పలకాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో అవినీతి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న మందులసామేల్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని వర్ధమానుకోట, ఫణిగిరి, నాగారం, బంగ్లా, నర్సింహులగూడెం, ఈటూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ, వార్డు సభ్యులు, కార్యకర్తలు,బీజేపీ నుండి జిల్లా నాయకులు,కార్యకర్తలు తిరు మలగిరి కాంగ్రెస్ కార్యాలయంలో ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ సమక్షంలో సుమారు వెయ్యిమంది కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఫణిగిరి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, దేవిడి సుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ జంపాల శోభ రాజు, వర్ధమానుకోట బీఆర్ఎస్ వార్డ్ మెంబర్లు రెడ్డిమల్ల అశోక్, బీజేపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ,జిల్లా నాయకులు ఆలకుంట బాలకృష్ణ,మాజీ సర్పంచ్ నాగు వెంకన్న, బయ్యం వెంకన్న ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, జిల్లా నాయకులు పాశం యాదవరెడ్డి, నాగారం మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమన్న ,పార్టీ సీనియర్ నాయకులు జాజుల వీరన్న, వెంకటభిక్షం, నాతి వీరమల్లు, పంది శ్రీను, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో..

తనిఖీ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో చెక్ పోస్టును రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహన్ బుధవారం తనిఖీ చేశారు.ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో పోలీస్ కమిషనర్ ముమ్మర తనిఖీలు చేశారు.చెక్ పోస్టుల్లో ఎన్నికల అధికారులు,పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట చౌటుప్పల్ సిఐ ఎస్.దేవేందర్, ట్రాఫిక్ సిఐ సైదులు,ఎస్ఐ యాదగిరి ఉన్నారు.

ఫలించిన కాంగ్రెస్ రాయబారం

- నామినేషన్‌ను ఉపసంహరించుకున్న రమేశ్‌రెడ్డి
- మల్లు రవిపై ఎటాక్
- పటేల్‌కు నల్లగొండ టికెట్ హామీ ఇచ్చిన అధిష్టానం

నవతెలంగాణ-సూర్యాపేట



టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, రెబెల్ అభ్యర్థి పటేల్ రమేశ్‌రెడ్డితో కాంగ్రెస్ చర్చలు సఫలమయ్యాయి.హైకమాండ్‌తో పాటు రాష్ట్ర పెద్దల బుజ్జగింపుతో రమేశ్‌రెడ్డి నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని ప్రకటించారు.ఆయనకు పార్టీ అధిష్ఠానం ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చింది.కాంగ్రెస్ తనకు అవకాశం ఇవ్వకపోవడంతో సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సూర్యాపేట నుంచి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి కాంగ్రెస్ బీ-ఫామ్ ఇచ్చింది.దీంతో పటేల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఈ నెల 10న నామినేషన్ దాఖలు చేశారు.రెబల్‌గా ఆయన బరిలో ఉండి ప్రచారం నిర్వహించారు.ఈ క్రమంలో ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రోహిత్ చౌదరి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి తదితరులు బుధవారం స్థానిక రమేశ్‌రెడ్డి నివాసానికి వెళ్లారు.నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అందుకు పటేల్ ససేమీరా అన్నారు.కార్యకర్తలు కూడా నామినేషన్ ఉపసంహరించకోవద్దని తీవ్ర ఒత్తిడి తెచ్చారు.రమేశ్‌రెడ్డిని బుజ్జగించేందుకు వచ్చిన నేతలను ఆయన అనుచరులు అడ్డుకున్నారు.ఆయనకు అన్యాయం చేశారని, నామినేషన్ ఉపసంహరించుకునేది లేదని స్పష్టం చేశారు.నామినేషన్ ఉపసంహరించుకోవాల్సింది రమేశ్‌రెడ్డి కాదని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అని అన్నారు. చర్చలు జరుపుతుండగా వారు కూర్చున్న గదివైపు రాళ్లు విసిరారు.మల్లు రవి, రోహిత్ చౌదరిలు బయటకు వెళ్లకుండా గదికి తాళం వేశారు.ఈ సమయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిలు పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు.వచ్చే లోక్‌సభ ఎన్నికలలో నల్గొండ లోక్‌సభ సీటు ఇస్తామని హామీ ఇచ్చారు.దీంతో మెత్తబడిన రమేశ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణకు అంగీకరించారు.నామినేషన్స్ ఉపసంహరణకు చివరి రోజు కావడంతో చివరి నిమిషంలో రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌ను ఉపసహరించుకున్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తానని పటేల్ స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని తాను అనుకోలేదని కన్నీరు పెట్టుకున్నారు. తనకు ఎంపీగా అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డితో పాటు అధిష్టానం పెద్దలు హామీ ఇచ్చినట్లు చెప్పారు నామినేషన్ ఉపసంహరించేలా చేశారని ఆగ్రహంతో సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి పై దాడికి పటేల్ అభిమానులు యత్నించారు. చివరకు పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది.



తుంగతుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్, పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకన్నయాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డా అని,ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, పార్టీ కార్యకర్తలు అంతా సైనికుల్లా పని చేసి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్, పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకన్నయాదవ్ కోరారు.బుధవారం మండలకేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు..ఈ ప్రాంత ఎమ్మెల్యే ఇసుక దందాలకు భూకబ్జాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించి ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే ప్రజలు పెద్దఎత్తున హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాల లక్ష్మి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నాయకులు కిషన్‌రావు,మారగాని వెంకటయ్య, చిలుకల వెంకన్న,మిట్టగడుపులఅనోక్,మడ్డి కృష్ణమూర్తి,రుద్ర రామచంద్రు, తెడ్డు కృష్ణారావు,రవీందర్‌రెడ్డి, కొమ్ము జోహార్, పులి సత్తెమ్మ, అజయ్‌కుమార్, కొండరాజ, పొన్నాల సృజన్ ,గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు బహుమతిగా ఇస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకొని తెలంగాణ తల్లి సోనియమ్మకు బహుమతిగా ఇస్తామని కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మహిళలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లబొల్లి మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డిని ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అనంతరం బీఆర్ఎస్,బీజేపీలకు చెందిన నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి సూర్యాపేట ఇన్‌చార్జి ధర్మార్జున్, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వీరన్ననాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమల్ల రమేష్, వట్టి ఖమ్మంపహాడ్ ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, గాయం శేఖర్‌రెడ్డి,వెన్న మధుకర్‌రెడ్డి,ఖమ్మం పాటి రాము సమీర్, దొనకొండ మహేష్, జంపాల అంజయ్య, సంజీవ, సైదులు, హరికృష్ణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ్‌ను భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

నవతెలంగాణ-పాలకవీడు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలవాలని ఆపార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో బుధవారం జాన్‌పహాడ్‌దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్గా, మహంకాళి గూడెంలలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ ఆరు హామీలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్‌వీ. సుబ్బారావు, ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ మాలోతుమోతిలాల్‌నాయక్, జిల్లా నాయకులు బైరెడ్డి జితేందర్‌రెడ్డి,ఎంపీటీసీలఫోరం మండలఅధ్యక్షులు మీసాలఉపేందర్, ఎంపీటీసీలు రమావత్ నేమానాయక్,బానోత్ వెంకటి,నాయకులు బెల్లంకొండ నరసింహరావు,జ్యోతి,బుడిగే సైదులు,వెచ్చ సందీప్,శ్రీకాంత్, శేషు,సుబ్బు గౌడ్,కిషన్, దావీదు,సైదరావు,వేణు,నాగరాజు పాల్గొన్నారు.



'మందులసామేల్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం'

నవతెలంగాణ-మద్దిరాల

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ భారీ మెజారిటీతో విజయంసాధించడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.బుధవారం పోలుమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు.వారికి మందులసామేల్, వెంకన్నయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌లో చేరినవారిలో పరాల వెంకన్న, రేసు లింగయ్య,అక్కినపల్లిరాజు, మోడెంరాజు, గుర్రాలభరత్, ఆకుల అచ్చయ్య, ఆకుల మల్లయ్య, చిలువేరు భిక్షం,పాలకూర వెంకటయ్య, కొత్తపల్లి శీను, తన్నీరు శీను, మామునూరి వెంకటేశ్వర్లు, విక్రం, తునికి మల్లయ్య, మదార్, అక్కినపల్లి యాకయ్య, కొయ్య గూరు, ఉపేందర్, తాళ్లపల్లి కంఠం ఆంజనేయులు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో యువజన మండల అధ్యక్షులు మామునూరి ఉపేందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేసు లింగయ్య పాపయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌ను వీడి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన నాటిన ఉండి ఎన్నో అవమానాలకు గురయ్యా యన్నారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో చింతకుంట్ల సైదులు, బెక్కం బ్రహ్మయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ,మండల అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, రణపంగ, నాగయ్య, సింగిల్ విండోడైరెక్టర్ సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనతం చిన్న సీతారాం రెడ్డి, రంగారెడ్డి, పాండు నాయక్, మచ్చ శ్రీను, రామ్ రెడ్డి, రమాదేవి, వెంకట్ రెడ్డి, మల్లాచారి , సైదా నాయక్ , పాల్వాయి కృష్ణమూర్తి ,గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో 7గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, 14 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.నామినేషన్ల చివరి నాటికి 33 మంది అభ్యర్థులు 48 సెట్ ల నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.12 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడగ,21 మంది అభ్యర్థులలో నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు బుధవారం వరకు ఏడుగురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని, 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. గాదరి కిషోర్ కుమార్ (బీఆర్ఎస్),మందుల సామేల్ (కాంగ్రెస్), కడియం రామచంద్రయ్య (బీజేపీ),బొడ్డు కిరణ్(బీఎస్పీ), ఈదుల వీరపాపయ్య(ఎంసీపీఐయూ), కోతి ఇందిర(టీసీపీఐ), దాసరి బాలస్వామి(డీఎస్.పి), దేవరకొండ జానయ్య(ఆర్పిఐ), సిరిపంగి నరసింహ (బీఆర్ఎస్ పి),బ్యాగరి అనంతయ్య (యుగతులసి), సిరపంగి అరవింద్,ఏశమల్ల రవి ప్రసాద్, కొంగరి మల్లయ్య, యాతాకుల శేఖర్ బరిలో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరి రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు,ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



వట్టె గెలుపు కోసం పాదయాత్ర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ ఏనుగుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం పార్టీ యువత మండలంలోని సింగారెడ్డిపాలెం, అనంతారం, దోసపహాడ్, నాగులపహాడ్ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా పాదయాత్రను బీఎస్పీ జిల్లా నాయకులు అశోక్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లానాయకులు ఆవుల అంజయ్య మాట్లాడుతూ యువకులు ఉత్తేజంతో ప్రతి గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీంపంగి నాగరాజు, నకిరేకంటి వెంకన్న, లక్కపాక సైదులు, మాజీ ఎంపీటీసీ మట్టపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మున్నా వెంకన్న, ఎల్‌పసి శ్రీనివాస్, పాల వెంకన్న, పెర్ల రాంబాబు, ఒగ్గు కిరణ్ పాల్గొన్నారు.

గడపగడపకు ముమ్మరంగా ప్రచారం

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు వార్డు అధ్యక్షులు బల్లూరి సుధాకర్, వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉత్తమ్‌పద్మావతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం గడపగడపకు ప్రచారం ముమ్మరంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారు. ఐరన్ చేస్తూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న ఆలేటి సత్యనారాయణ, ఉల్లెందుల శ్రీను, ఉల్లెందుల సతీష్ పాల్గొన్నారు.

అనంతుల పద్మమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల పద్మమ్మ అకాల మృతి బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు.గొల్లపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట నక్కనమోని పరమేష్, అలంపల్లి వెంకటయ్య,ఆలవాల వెంకటయ్య,అనంతుల వెంకటయ్య,అనంతుల నర్సింహ్,అనంతుల పెద్ద జంగయ్య, అనంతుల పెద్ద మల్లేష్, అనంతుల వెంకటయ్య, అలవాల వెంకటయ్య, అనంతుల సత్యనారాయణ, అనంతుల రాములు, అనంతుల యాదయ్య, విష్ణుమూర్తి,నక్కనమోని యాదగిరి,చాట మల్లేష్, చాట తిరుపత్తయ్యఉన్నారు.



రేసు మొదలైంది

- తారా స్థాయికి ఎన్నికల పోరు
- బరిలో 92 మంది
- అభ్యర్థుల మధ్య హోరాహోరీ
- మూడు నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ, సూర్యాపేటలో చతుర్ముఖ పోటీ
- ప్రచారంపై దృష్టిసారించిన అభ్యర్థులు, ఓటర్లను ఆకర్షించేందుకు నేతల ఎత్తుగడలు

నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య అసలు సిసలైన రేసు మొదలైంది.మొన్నటి వరకు పార్టీల నుండి టికెట్ ఎవరికి వస్తుంది... బరిలో ఎవరు ఉంటారు... ఎవరు తప్పుకుంటారు.. అనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.బుధవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ఎన్నికల రేసులో ఎవరెవరు ఉన్నారని లెక్క తేలింది. దీంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 92 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరి మధ్య హోరాహోరీ ప్రచారం కొనసాగనున్నది. గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ ప్రభావంతో వార్ వన్ సైడ్ కనిపించినా.. ఈసారి ఎన్నికల్లో గెలవడం అంత తేలికగా కనిపించడం లేదు. ఏ సామాజిక వర్గం ఎటువైపు, ఎవరు ఎటు పోతున్నారో అన్నదే ప్రధానమైన చర్చ జిల్లాలో నెలకొంది. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేటలో మాత్రం చతుర్ముఖ పోటీ ఉండగా తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ లో మాత్రం త్రిముఖ పోటీ నెలకొంది. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం),బీజేపీ అభ్యర్థుల మధ్యే గట్టి పోటీ ఉండనున్నది. అభ్యర్థులకు కొన్ని చోట ఎవరు రెబల్ గా పోటీ లేకపోవడంతో అసమ్మతి బెడద కొంతమందికి తప్పింది. అదేవిధంగా తుంగతుర్తి, హుజూర్నగర్ లో మాత్రం కొంత రెబల్ అభ్యర్థుల బెడద నెలకొంది. దీంతో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించి ఓట్లను కొల్ల గొట్టేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రధానంగా సూర్యాపేట నియోజకవర్గంలో 20 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదేవిధంగా తుంగతుర్తి లో 14 మంది, కోదాడలో 34 మంది, హుజూర్‌నగర్‌లో 24 మందితో కలుపుకొని మొత్తంగా జిల్లాలో 92 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ:

ప్రధానంగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా ఈసారి కూడా ఆయనే అభ్యర్థిగా



బరిలో ఉండగా కాంగ్రెస్ నుండి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,బీఎస్పీనుండి వట్టే జానయ్య యాదవ్, బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వరరావు బరిలో ఉన్నారు.గత ఎన్నికల్లోనూ వీరే ఉండగా ఈసారి మాత్రం బీఎస్పీ నుండి వట్టెజానయ్యయాదవ్ బరిలో ఉన్నారు.దీంతో చతుర్ముఖపోటీ ఏర్పడింది.కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ జగదీశ్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ ప్రచారం చేస్తున్నాయి. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తన గెలుపుకు బాటలు అంటూ జగదీశ్‌రెడ్డి ముందుకు వెళ్తుండగా.. ప్రభుత్వ వ్యతిరేకతే తమకు అనుకూలత అంటూ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక బీజేపీ మాత్రం కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని అంటూ ప్రచారం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు.బీఎస్పీ నుండి వట్టే జానయ్య యాదవ్ మాత్రం తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురు దొరలే తిరిగి ఈసారి కూడా పోటీ చేస్తున్నారని వారిని కాదని బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.కాగా పట్టణ ఓటర్లు ఈసారి ఎవరికి పట్టం కట్టబోతున్నారో అనే ఆసక్తికర అంశం చర్చగా మారింది. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంపై దృష్టిసారించారు. ప్రధాన పార్టీలైన అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంతో గ్రామ గ్రామాన వెళ్తున్నారు. ప్రత్యర్థులకు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తూ గ్రామాల్లో మండలాలలో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. అభ్యర్థులు ఇంటికి వెళ్లి ఓటర్లను దర్శించుకుంటున్నారు. గతంలో వారు చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యర్థులపై విమర్శల వర్షం కురిపిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు.అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక్కడ మాత్రం 14 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీల తరపున ఎవరు బరిలో ఉన్నారో తేలడంతో పార్టీ శ్రేణులు సైతం సహనంతో అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్నారు. ఇకపోతే కోదాడ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో 34 మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి పద్మావతి,బీఆర్ఎస్ నుండి బొల్లం మల్లయ్యయాదవ్,సీపీఐ(ఎం) నుండి మట్టిపెల్లి సైదులు పోటీపడుతున్నారు. వీరి ముగ్గురి మధ్య నువ్వా నేనా అనే విధంగా హోరాహోరీగా త్రిముఖ పోటీ ఏర్పడింది. గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తూ ఓట్లను ఆకర్షిస్తున్నారు. హుజూర్‌నగర్ లో 24 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో కాంగ్రెస్ నుండి ఉత్తంకుమార్‌రెడ్డి,బీఆర్ఎస్ నుండి శానంపూడి సైదిరెడ్డి,సీపీఐ(ఎం) నుండి మల్లు లక్ష్మీ,ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి పిల్లుట్ల శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. వీరి మధ్య కూడా ప్రధాన పోటీ నడుస్తుంది. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న హుజూర్‌నగర్‌లో పాగా వేసేందుకు సీపీఐ(ఎం) ప్రయత్నిస్తుంది. అదేవిధంగా ప్రచారంలో దూసుకుపోతుంది. ఇదే క్రమంలో సైదిరెడ్డికి ఆ పార్టీకి చెందిన శ్రీలతరెడ్డి బీజేపీ నుండి రెబల్‌గా బరిలో ఉండడంతో ఆయనకు తలనొప్పిగా మారింది. ఈ రకంగా ఎన్నికల జోరు, అభ్యర్థుల ఫైనల్ లిస్టుతో పాటు ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల మధ్య అరవీర భయంకర పోటీ కొనసాగుతుంది. ఇంకా అభ్యర్థుల ప్రచారానికి 13 రోజుల గడువు మాత్రమే ఉండటంతో అభ్యర్థులంతా గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ఎత్తుగడలు వేస్తూ ముందుకెళు తున్నారు. వీరిలో విజయం ఎవర్ని వరిస్తుందో డిసెంబర్ 3 న తేలనున్నది.

జిల్లాలో ఓటరు స్లిప్‌ల పంపిణీ

- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టనున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9,85,962 మందికి ఓటర్ స్లిప్పులను బీఎల్ఓల ద్వారా ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ స్లిప్ తో పాటు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక కార్డు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లాలో వృద్ధులు, వికలాంగులు జిల్లాలో 1008 పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసి ఉన్నారని, ఓటు ఇంటి వద్దే వినియోగించుకోవాలని సూచించారు. హుజూర్‌నగర్ నుండి 267 మంది, కోదాడ నుండి 176, సూర్యాపేట నుండి 229, తుంగతుర్తి నుండి 336 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. జిల్లాలో 124 మంది అభ్యర్థులకు గాను 32 మంది అభ్యర్థుకు ఉపసంహరించుకున్నారని ప్రస్తుతం ఆయా నియోజక వర్గాలలో 92 మంది పోటీలో ఉన్నారని, హుజూర్‌నగర్‌లో 24 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 2 బ్యాలెట్ యూనిట్లు , కోదాడ నుండి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు, సూర్యాపేట నుండి 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 2 బ్యాలెట్ యూనిట్లు అలాగే తుంగతుర్తి లో 14 మంది పోటీలో ఉన్నందున ఒక బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. రిజర్వ్ లో 893 తో పాటు మరో 570 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. జిల్లాలో పట్టుబడిన నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు సదరు బాధితులు ఆధారాలు చూపిస్తే 24 గంటలలో విడుదల చేస్తామన్నారు.ఈ నెల 22, 23వ తేదీలలో పీఓ,ఏపీఓలకు, 24 తేదీన ఓపీఓలకు ఆయా నియోజకవర్గ స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట నజర్ పెట్టామని, కేసులున్న వారిని బైండోవర్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,ఎంసీసీ నోడల్ ఆఫీసర్ డీఈఓ సతీష్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు,డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, డీఈఓ మల్లేశం, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను బుధవారం కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎన్నికల సందర్భంగా పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.సమస్యాత్మక గ్రామాలను గుర్తించి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌రమణారెడ్డి, నాగారం సీఐ శివశంకర్, తిరుమలగిరి ఎస్సై వై.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుంభం రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన కుంభం రాములు మృతి చాలా బాధకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులుదొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు, అండేకార్ అశోక్, వెంకటేష్, అన్నారు. పలువురు నాయకులు వారు రాములుకు శ్రద్ధాంజలి ఘటించారు.కురుమేడు గ్రామానికి ఎంతో వెన్నుదన్నుగా ఉంటున్న కుంభం శ్వేతా శ్రీశైలంగౌడ్ తండ్రి అయిన కుంభం రాములు మృతి చెందడం చాలా బాధాకరమని వారన్నారు. రాములు తనయుడు శ్రీశైలం ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ సమాజ సేవలో ముందుంటాడన్నారు.మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో సంఘసంస్కరణ వేత సామాజిక నేత గౌని కాటమరాజు రాజ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అండే కార్ వెంకటేష్,నాదిరి, శ్రీశైలం, మాజీ సర్పంచ్ నాది రమేష్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కురుమేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం,మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్, మాజీ ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య గౌడ్ వర్గాల సర్పంచ్ రవి, అధ్యక్షుడు చేపూరి వెంకటేష్, పూలమని శేఖర్ పోలమూరు యాదయ్య ఉన్నారు.

